# మాదిరి ప్రశ్నపత్రం - 5

## పదవ తరగతి - తెలుగు

**సమయం: 3 గం॥ 15 ని॥లు**

**సూచనలు:-** I) సమాదానాలు రాయడం ప్రారంభించడానికి ముందు ప్రశ్నపత్రాన్ని క్షుణ్ణముగా 15 ని॥లు చదివి అవగాహన చేసుకోండి.

II) పార్ట్ - ఏ లో ఇవ్వబడిన ప్రశ్నలకు సమాధానాలు విడిగా జవాబు పత్రంలో రాయండి.

III) పార్ట్- బి లో ఇచ్చిన అన్ని పత్రశ్నల జవాబులు ప్రశ్నపత్రములోనే రాసి పార్ట్-ఏ జవాబు పత్రముతో జత చేయవలెను.

**సమయం:- 2 గం॥ 45 ని॥లు పార్ట్-ఏ మార్కులు: 60**

### I అవగాహన - ప్రతిస్పందన

**అ) ఈ క్రింది పేరాను చదవండి ప్రశ్నలకు జవాబులు రాయండి. 5×1=5**

హనుమంతుడు మహేంద్రగిరి శిఖరం మీద అడుగుపెట్టాడు. వానరులంతా చుట్టూచేరారు. పెద్దలకు నమస్కరించాడు హనుమంతుడు. “చూశాడు సీతమ్మ”ను అని ప్రకటించాడు. అందరూ ఆనందించారు. లంకా ప్రయాణ విశేషాలను వారికి వివరించాడు మారుతి. అంగదుడు “ఓ వీరులారా! సీతాదేవి జాడ తెలిసిన తరువాత కూడా ఆమె లేకుండా శ్రీరాముని దగ్గరికి వెళ్ళడం సబబు కాదు. లంకకు వెళ్ళి రావణున్ని చంపి సీతను తీసుకోని శ్రీరాముని వద్దకు వెళుదామని అన్నాడు. జాంబవంతుడు, అగదుడి మాటలను ఖండించాడు. శ్రీరామ సుగ్రీవులు సీతను చూసి రమ్మన్నారే కాని తీసుకురమ్మనలేదు.

**ప్రశ్నలు**

1) హనుమంతుడు ఎక్కడ అడుగు పెట్టాడు?

2) సీతను ఎవరు చూశారు?

3) జాంబవంతుడేమన్నాడు?

4) ఎవరిని ఎవరు ఖండించాడు?

5) ఎవరిని చంపాలని అనుకున్నారు?

**ఆ) క్రింది పేరాను చదివి 5 ప్రశ్నలు తయారు చేయండి? 5×1=5**

జనపదం అంటే గ్రామం. జనపదం నివసించేవాళ్ళు జానపదులు. వీళ్ళు ప్రదర్శించే కళలను జానపద కళలు అంటారు. యక్షగానం, వీధి నాటకం, వీరభద్ర విన్యాసాలు, హరికథ, ఒగ్గుకథ, బుర్రకథ వంటివి కొన్ని జానపద కళారూపాలు. వీటిని కాపాడుకోవల్సిన బాధ్యత మనపైన ఉన్నది. చిత్రలేఖనం, సంగీతం, శిల్పం, నృత్యం, కవిత్వం వంటివి లలిత కళలు. భావం మనస్సుకు హత్తుకునే రకంగా బొమ్మను గీయడం చిత్రలేఖనం. వీనుల విందుగా ఉండే గానకళ సంగీతం. రాళ్ళను చెక్కి అనేక భావాలను మనసులో కలిగించే కళ శిల్పకళ. రాగ, తాళ, లయలకు తగిన విధంగా అభినయం చేయడం నృత్యకళ.

<u>ప్రశ్నలు</u>

6.

7.

8.

9.

10.

**ఇ) క్రింది పద్యాలలో ఏదైన ఒక పద్యానికి సమాధానం వ్రాయండి. 1×10=10**

కింది పద్యాన్ని పాదభంగం లేకుండ పూరించి భావం రాయండి.

11. ఘనుడవ్వాడగు ------------------------------విశ్వనాథేశ్వరా!

కులమున్----- ---------------------------- వదాన్యోత్తమా!

**కింది పద్యానికి ప్రతి పదార్థం రాయండి.**

తెలంగాణమ్మున గడ్డి పోచయును సంధించెన్ కృపాణమ్ము! రా
జలలాముండను వాని పీచమడచన్ సాగించె యుద్ధమ్ము! బీ
తిలిపోయెన్ జగమెల్ల యేమియగునో తెల్యంగరాకన్! దిశం
చలముల్ శక్రధన:పర: పరంపరలతో సయ్యాటలాడెన్ దివిన్"

## II వ్యక్తీకరణ - సృజనాత్మకత

**అ) క్రింది ప్రశ్నలలో ఏవైన 3 ప్రశ్నలకు 5 వాక్యాలలో సమాదానాలు రాయండి? 3×4=12**

12) ఓల్డ్ సిటీ జీవితాన్ని చార్మినార్ కథలలో ఏ విధంగా తెలియజేశారు?

13) "దానము" చేయవలసిన ఆవశ్యకతను తెలియజేయండి?

14) డా॥ సి. నారాయణ రెడ్డి గారి రచన శైలిని రాయండి?

15) గోలకొండ పట్టణంలో జనాభ ఎందుకు పెరిగింది?

16) కృష్ణస్వామి ముదిరాజ్ రచయితను గురించి రాయండి?

17) తెలంగాణ పిల్లలోని విప్లవాత్మకమైన కదలికలు ఊరికే పోలేదని ఎందుకన్నాడు కవి?

**ఆ) క్రింది వాటిలో ఏవైన మూడు ప్రశ్నలకు పది వాక్యాలలో జవాబులు రాయండి. 3×7×21**

18) ఎవరి భాష వారికే వినసొంపు ఎలానో నిరూపించండి?

19) తెలంగాణ సాధించుకున్న రోజున మన ప్రజల అనుభూతిని రాయండి?

20) దిక్కులన్ని బలి చక్రవర్తి పొగిడిన విధానంను రాయండి?

21) సత్ప్రవర్తన వల్ల పొందే ఫలితాలు రవాయండి?

22) రామునవ పరిపాలన నేటికి ఆదర్శవంతమైన పాలన వివరించండి?

23) దుష్ట ఆలోచనలే దుర్గతిపాలు చేస్తాయి. రామాయణం ఆధారంగా వ్రాయండి?

**ఇ) కింది ప్రశ్నలలో ఒక దానికి జవాబు రాయండి. 1×7=7**

24) మీ పాఠశాల వార్షికోత్సవానికి ఆహ్వానిస్తు "ఆహ్వాన పత్రిక" రాయండి?

25) తెలంగాణ తల్లి ఏకపాత్ర వాక్యలను రాయండి?

26) అవయదానము ప్రాముఖ్యతను తెలియజేస్తు పత్రిక కార్యాలయానికి లేఖ రాయండి?

## పార్ట్-బి

**సమయం:- 30 ని॥**

**సూచనలు:-** 1) విద్యార్థులు సమాధానాలను ప్రశ్నపత్రంలో కెటాయించిన స్థలంలో రాయాలి?

2) పూర్తి చేసి పార్ట్-బి ప్రశ్నపత్రం పార్ట్- ఏ జవాబు పత్రంలో జత చేయాలి.

### I పదజాలం

**అ) కింది పదాలను ఉపయోగించి సొంత వాక్యాలు రాయండి** **2×1=2**

1) పసందు:

2) తలదాచుకోడం:

**ఆ) కింది వాటికి సరైన సమాధానం గుర్తు ఎ,బి,సి,డి, లను బ్రాకెట్‌లలో రాయండి. 8×1=8**

3) రజిత ప్రతిరోజు భుక్తిశాలలో భోజనం చేస్తుంది. భుక్తిశాల అర్థం? ( )

ఎ) భోజనశాల బి) వంటశాల సి) గది డి) పాఠశాల

4) హస్తవాసి కి అర్థం ( )

ఎ) చేతిచలువ బి) కాలు సి) చేతి డి) హస్తము

5) ప్రతి మనిషికి మరణం తప్పదు. రణంకు పర్యాయ పదాలు ( )

ఎ) చావు, కావు బి) చావు, మృత్యువు సి) మృతుడు, చంపు డి) మరణం-రణం

6) వంశము, తెగ, ఇల్లు, నానార్థ పదం గుర్తింపుము ( )

ఎ) జాతి బి) నీతి సి) గృహం డి) కులము

7) విధ్యార్థులు ఆశతో పాఠశాలకు వస్తున్నారు. ఆశకు నానార్థాలు ( )

ఎ) కోరిక, దిక్కు బి) వాంచ, కోరిక సి) కోరిక, ఆసక్తి డి) ఆశయం, కోరిక

8) అతని మాటలో నాకు సందేహము కనపడుతుంది. సందేహముకు వికృతి ( )

ఎ) సందెము బి) సందియము సి) సందేశము డి) ఉపదేశం

9) కరెంటు స్థంభంపై కాకి వాలింది, కంబం విద్యుత్తు తీగెలతో ఉంది? ( )

ఎ) స్తంబం, కంబం బి) కరెంటు, కంబం సి) కాకి, కరెంటు డి) తీగె, కంబం

10) మత్స్యముల వంటి కన్నులు కలది. వ్యుత్పత్తిర&థ పదం గుర్తించుము. ( )

ఎ) కమలాక్షి బి) మచ్చెకంటి సి) ఇంతి డి) వనజనేత్రి

## II) వ్యాకరణం

**ఇ) కిందివాటికి సరైన సమాధానం గుర్తు ఎ,బి,సి,డి, ను బ్రాకెట్లలో రాయండి. 10×1=10**

11) కిందివాటిలో "నవోదయము" ఏ సంధి ( )

ఎ) సవర్ణదీర్ఘ సంధి బి) అత్వ సంధి సి) గుణసంధి డి) యణాదేశసంధి

12) బ్రతుకు త్రోవ - విగ్రహవాక్యం ( )

ఎ) బ్రతుకుయొక్క త్రోవ బి) బ్రతుకునకుత్రోవ

సి) బ్రతుకులో త్రోవ డి) బ్రతుకుత్రోవ

13) ఊపిరి+ఆడని కలిపి రాయగ ఏర్పడే పదం? ( )

ఎ) ఊపిరాడని బి) ఊపిరీడని

సి) ఊపిరీ అడని సి) ఊపిరి ఆడని

14) ద్వంద్వ సమాసం ఉదహరణ పదం ( )

ఎ) తల్లిదండ్రులు బి) అధికారులు సి) జలములు డి) నలుదిక్కులు

15) రూపకాలంకార లక్షణం ( )

ఎ) హల్లుల జంట అర్థభేదంతో రావడం

బి) ఒక విషయాన్ని ఉన్నదాని కంటే అధికంగా

సి) ఉపమేయానికి ఉపమానానికి భేదం ఉన్నా లేనట్లు చెపితే అది

డి) అక్షరం అనేక సార్లు తిరిగి రావడం

16) పూజ పూజ చేసింది గుడిలో ( )

ఎ) ఉపమాలంకారం బి) స్వభావోక్తి

సి) అతిశయోక్తి డి) ఛేకానుప్రాస

17) భరనభభరవ అనే గణాలు గల పద్యం ( )

ఎ) శార్దూలం బి) మత్తేభం సి) ఉత్పలమాల డి) చంపకమాల

18) పద్యంలో ఎన్నోవ అక్షరానికి ప్రాస వేస్తారు? ( )

ఎ) మొదటి బి) రెండవ సి) పది డి) పదకొండు

19) య ర ల వ ల ను ఏమంటారు? ( )

ఎ) గుణములు బి) త్రికములు సి) వృద్ధులు డి) యణ్ణలు

20) రాజు, పాఠశాలకు వెళ్ళి చదువుకున్నాడు. ఇది ఏ వాక్యం ( )

ఎ) సంశ్లిష్ట బి) సామాన్య సి) సంయుక్త డి) ఏదికాదు